తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




**ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదు.. ఆవిష్కరణలకు కేంద్రబిందువు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

సంపుటి 1 సంచిక :151 ఎడిటర్: బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 4-01-2025 వెల: 5/రూ.

## పెండింగ్ చలానాలు చెల్లించాలి



డైలీ రిపోర్ట్, నందిగామ జనవరి 04:

ప్రతి ఒక్కరు పెండింగ్ చలానాలు తప్పక చెల్లించాలి అని సిఐ వైవిఆర్ నాయుడుతెలిపారు .వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలిఅని రోడ్డు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ అన్నారు .నందిగామ పట్టణంలో వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపట్టడం జరిగిందని నందిగామ సిఐ వైవిఆర్ నాయుడు తెలిపారు. నందిగామ అండర్ పాస్ వద్ద మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ, నందిగామ ఎస్ఐ అభిమన్యు లతో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక వాహనానికి పెండింగ్ చలానా లు చెల్లించాలని హెల్మెట్ ధరించాలని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని వాహన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

## పి డి యస్ బియ్యం అక్రమ రవాణా ఆపాలని తహశీల్దార్ వినతి పత్రం ఇస్తున్న జనసేన



డైలీ రిపోర్ట్ జనవరి 04 జగ్గయ్యపేట:
ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గంలో పిడియస్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిందిగా జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, జనసేన నాయకులు షౌకత్ అలీ, ఆవాల భవానీ ప్రసాద్, పోలంపల్లి బాలకోటి, పాటి సాంబ తదితరులు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి మరియు స్థానిక జగ్గయ్యపేట తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు
_ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత 6 నెలలుగా ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ పిడియస్ బియ్యం అక్రమ రవాణాను ఆపుటకు తీవ్ర కృషి చేయుచున్నారు, కానీ జగ్గయ్యపేట మండలం మరియు జగ్గయ్యపేట పట్టణంలోని యండి యూ వెహికల్ ఆపరేటర్లు మరియు కొంత మంది ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఈ పిడియస్ బియ్యాన్ని అక్రమంగా, యేదేచ్ఛగా రవాణాను కొనసాగిస్తున్నారు. ఎమ్ డి యూ వెహికల్ ఆపరేటర్లు మరియు కొంత మంది ప్రైవేటు వ్యక్తులతో కలిసి ప్రజలకు పంపిణీ చేయవలసిన పిడియస్ బియ్యాన్ని , తక్కువ రేటుకు పంపిణీ చేసిన బియ్యాన్ని ప్రజల వద్ద వీధి, వీధి తిరుగుతూ కొనుగోలు చేసి అక్రమ రవాణా చేసే వారికి ఎక్కువ రేటు కు అమ్ముకుంటున్నారు. ప్రజా పంపిణీలో భాగం అయిన యంయం డి యూ వెహికల్ ఆపరేటర్లు పంపిణీ చేస్తున్న సమయం మరియు స్థలం ఈ ప్రైవేటు వ్యక్తులకు సమాచారం చేరవేసి పిడియస్ బియాన్ని కొనుగోలు చేయించి, అనువైన సమయంలో లేదా అర్ధరాత్రి సమయాల్లో MDU వెహికల్ ద్వారా ఈ అక్రమ బియ్యాన్ని స్టాక్ పాయింట్లకు చేరవేస్తున్నారని, పిడియస్ బియ్యం అక్రమ రవాణాను తీవ్రంగా పరిగణించి వెహికల్ ఆపరేటర్లు మరయు అక్రమ రవాణా చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులపై గ్రామ మరియు వార్డు స్థాయిలో రెవెన్యూ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారితో నిఘా ఏర్పరిచి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలసినదిగా కోరారు.

## బొడ్డు కిరణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అనాథ ఆశ్రమం లో ఆహార పంపిణీ









అమీన్ పూర్/సంగారెడ్డి జనవరి 04
సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో బొడ్డు కిరణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.బొడ్డు కిరణ్ కుమార్ భారతి నగర్ మిత్ర బృందం సుమన్ గౌడ్ ,రాజు గౌడ్ ,శంకర్ , అనిరుధ్ ఆద్వర్యం లో ప్రతి ఏడు చేసే సమాజ సేవ కార్యక్రమాలు వారి నాన్న జ్ఞాపకార్థం లో భాగంగా ప్రతి ఏడు ఈ సంవత్సరం కూడా అనాథ ఆశ్రమం లో ఆహార పంపిణీ మరియు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తల్ల సుమన్ గౌడ్, బేగం పేట్ రాజు గౌడ్ , కార్కే అనూప్ యాదవ్, అనురుద్ రావు,మూర్తి,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి దామోదర్



సంగారెడ్డి: డైలీ రిపోర్ట్ జనవరి 04
సంగారెడ్డి పట్టణంలో పురపాలక శాఖ ఆద్వర్యం లో పట్టణం లో 44 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేందర్ మంత్రి దామోదరకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛతంతో అభినందనలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. చదువుకుంటే సమాజంలో ఒక మార్పు వస్తుందన్నారు. సావిత్రి భాయ్ పూలే స్ఫూర్తిని తీసుకుని ముందుకు పోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. 1993లో ఆందోల్ లో మహిళా సంఘాలకు 5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించామన్నారు.